

RNI: APTEL/2010/36742

న్యూస్ వార్ వార్తా పత్రిక

విలేకరులు కావలెను
తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువతీ యువకులకు జర్నలిస్టుగా పనిచేసేందుకు సదావకాశం
న్యూస్ వార్ దిన పత్రిక
నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో
వార్తా సేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.
94409 91979

నల్లగొండ | epaper.news war.com | శుక్రవారం 12, జూన్ 2026 | సంపుటి :16 సంచిక :72 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00



# కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం.! క్లారిటీ ఇచ్చిన కేసీ వేణుగోపాల్

కాంగ్రెస్ పార్టీతో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) విలీనం కానుందంటూ ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పందించారు. టీఎంసీ కాంగ్రెస్‌లో విలీనం అవుతుందనే ప్రచారం పూర్తిగా నిరాధారమైనదని, అవి కేవలం పుకార్లు మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని కొట్టిపారేశారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ కార్యాచరణను స్వతంత్రంగా కొనసాగిస్తోందని, టీఎంసీ కూడా తన పార్టీ విధానాల ప్రకారమే ముందుకు సాగుతోందని తెలిపారు. ఈరోజు (గురువారం) ఢిల్లీ ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ నేతల సమావేశం జరిగింది.


2



# మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ.. రాజ్యసభకు ప్రకాశ్ చిక్ బరైక్ రాజీనామా

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. సీనియర్ నేతలు పార్టీని వీడుతున్నారు. రాజీనామాల పరంపర కొనసాగుతోంది. మూడు రోజుల క్రితం సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. నిన్న మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆమె బీజేపీలో చేరతారన్న ప్రచారం జరుగుతోంది. ఈ రోజు (గురువారం) ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.ప్రకాశ్ రాజీనామాతో రాజ్యసభలో టీఎంసీ ఎంపీల బలం 10కి పడిపోయింది.

2



2

# ఒమన్ తీరాన చమురు నౌకలో పొగలు.. 20 మంది భారత నావికులు సురక్షితం!




## ఖమ్మం రైతాంగానికి

# శాశ్వత సాగునీటి భద్రతే లక్ష్యం

- అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తాం
- సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తాం
- సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు
- వరద రక్షణ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం
- రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2 లో..



ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు(గురువారం) జలసౌధలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.

సీతమ్మసాగర్ సహా అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అని మంత్రి తెలిపారు.

## పనిచేయని సీఎంకు ఇన్ని క్యాంపు

# కార్యాలయాలు ఎందుకు?



2

మీనాక్షి నటరాజన్ పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం

ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచింది

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా?

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు

## గోదావరి పుష్కరాల కోసం

# ప్రత్యేక ప్రణాళికతో వెళ్తున్నాం



2

రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డ్రైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) హుస్నాబాద్ బస్టాండ్‌ని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాలు గురించి అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు.

2



# ముదురుతున్న 'టీఆర్ఎస్' టైటిల్ వార్.. రంగంలోకి మరో పార్టీ

## 20 ఏళ్లుగా నాకు ఎలాంటి జ్వరం, దగ్గు,


# బిపి రాలేదు: బండి

హైదరాబాద్:

దేశంలో మామిడికాయ తినాలంటే భయపడే పరిస్థితి వచ్చిందని కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. పాలు తాగితే 3 రోజులు ఆస్పత్రి పాలయ్యానని అన్నారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై రైతు సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. 20 ఏళ్లుగా తనకు ఎలాంటి జ్వరం, దగ్గు, బిపి రాలేదని, తనకు ప్రధాని నరేంద్ర మోడీ స్ఫూర్తి అని తనకేమీ కాదని భరోసాగా ఉన్నారని తెలియజేశారు. హైదరాబాద్ లో పాలు తాగి ఆస్పత్రి పాలయ్యానని, ఎలాంటి వ్యాధులు లేవు..తప్పెవరిదంటే.. తనదేనని అన్నారు. రైతులు కోటీశ్వరులవడమేమో కానీ.. ధాన్యమే కొనే పరిస్థితి లేదని, రోగానికి కారకులం మనమేనని.. నివారణ చేసేది కూడా మనమేనని బండిసంజయ్ పేర్కొన్నారు.




2 లో..



# ఎల్ నినో ప్రభావంతో రుతుపవనాలకు అంతరాయం

# కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం.! క్లారిటీ ఇచ్చిన కేసీ వేణుగోపాల్

ఢిల్లీ, , న్యూస్‌వార్ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీతో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) విలీనం కానుందంటూ ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పందించారు. టీఎంసీ కాంగ్రెస్‌లో విలీనం అవుతుందనే ప్రచారం పూర్తిగా నిరాధారమైనదని, అవి కేవలం పుకార్లు మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని కొట్టిపారేశారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ కార్యాచరణను స్వతంత్రంగా కొనసాగిస్తోందని, టీఎంసీ కూడా తన పార్టీ విధానాల ప్రకారమే ముందుకు సాగుతోందని తెలిపారు. ఈరోజు (గురువారం) ఢిల్లీ ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కాంగ్రెస్ అగ్రనేతలు చర్చించారు. మూడు గంటల పాటు సుదీర్ఘంగా ఈ సమావేశం సాగింది. ఈ సమావేశంలో చర్చించిన విషయాలపై మీడియాతో కేసీ వేణుగోపాల్ మాట్లాడారు.దేశ రాజకీయాల్లో ప్రతిపక్ష పార్టీల మధ్య సమన్వయం, ఎన్నికల పొత్తులు వంటి అంశాలు వేరని కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. పార్టీల విలీనం గురించి జరుగుతున్న ప్రచారం మాత్రం వాస్తవాలకు దూరమని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ఊహాగానాలను నమ్మొద్దని సూచించారు. ప్రస్తుతం కాంగ్రెస్, టీఎంసీ పార్టీల మధ్య విలీనానికి సంబంధించి ఎలాంటి చర్చలు జరగట్లేదని, అలాంటి ప్రతిపాదనలు కూడా లేవని కేసీ వేణుగోపాల్ స్పష్టత ఇచ్చారు. దీంతో కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం కానుందన్న ప్రచారానికి తెరపడినట్లైంది.

# మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ.. రాజ్యసభకు ప్రకాశ్ చిక్ బరైక్ రాజీనామా

కోల్‌కతా, , న్యూస్‌వార్ ప్రతినిధి

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. సీనియర్ నేతలు పార్టీని వీడుతున్నారు. రాజీనామాల పరంపర కొనసాగుతోంది. మూడు రోజుల క్రితం సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. నిన్న మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆమె బీజేపీలో చేరతారన్న ప్రచారం జరుగుతోంది. ఈ రోజు (గురువారం) ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.ప్రకాశ్ రాజీనామాతో రాజ్యసభలో టీఎంసీ ఎంపీల బలం 10కి పడిపోయింది. అయితే, ఇది ఆరంభం మాత్రమేనని, వచ్చే వారం మరి కొంతమంది ఎంపీలు కూడా రాజీనామా చేసే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మమతా బెనర్జీకి నమ్మిన బంటుగా ఉన్న సుఖేందు శేఖర్ రాయ్ పార్టీని వీడటంతో సంక్షోభం మొదలైంది. టీఎంసీకి చెందిన 19 మంది ఎంపీలు తిరుగుబాటు చేసి వేరుకుంపటి పెట్టుకున్నారు. ఈ బృందానికి టీఎంసీ సీనియర్ ఎంపీ కాకోలీ ఘోష్ నేతృత్వం వహిస్తున్నారు.దీదీకి అత్యంత విధేయంగా ఉన్న శత్రుఘ్న సిన్హా, యూసుఫ్ పఠాన్, సయాని ఘోష్ కూడా తిరుగుబాటు బృందంతో చేతులు కలిపారు. దాదాపు 64 మంది ఎమ్మెల్యేలు రెబల్స్‌గా మారారు. సంక్షోభం కారణంగా మమతా బెనర్జీ దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. తీవ్ర సంక్షోభం నేపథ్యంలో టీఎంసీ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోరినట్టు సమాచారం.

# ఒమన్ తీరాన చమురు నౌకలో పొగలు.. 20 మంది భారత నావికులు సురక్షితం!

కోల్‌కతా, , న్యూస్‌వార్ ప్రతినిధి

పశ్చిమాసియా సముద్ర జలాల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, ఒమన్ తీరంలో మరో వాణిజ్య నౌక ప్రమాదానికి గురైంది. గురువారం (జూన్ 11) ఒమన్ తీరానికి సమీపంలో ప్రయాణిస్తున్న 'ఎంటీ జల్‌వీర్' అనే చమురు నౌకలోని ఇంజిన్ రూమ్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి, భారీగా పొగలు వ్యాపించాయి. అయితే, ఈ నౌకలో ఉన్న 20 మంది భారతీయ నావికులు (సిబ్బంది) అందరూ క్షేమంగా ఉన్నట్లు అధికారిక వర్గాలు ప్రకటించాయి. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం.. ఎంటీ జల్‌వీర్ నౌక ఒమన్ తీరంలో ప్రయాణిస్తుండగా దాని ఇంజిన్ రూమ్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో నౌక నుంచి దట్టమైన పొగలు వ్యాపించాయి. బ్రిటిష్ సముద్ర నిఘా సంస్థ ఖఖమీూ కూడా ఒమన్ దేశపు రేవు పట్టణమైన 'సొహార్' కు ఈశాన్యంగా 21 నాటికల్ మైళ్ల దూరంలో ఒక ట్యాంకర్‌లో అగ్నిప్రమాదం జరిగినట్లు నివేదించింది. ప్రస్తుతానికి ఈ ప్రమాదం వల్ల ఎలాంటి పర్యావరణ నష్టం (ఆయిల్ లీకేజీ వంటివి) వాటిల్లలేదని సమాచారం.

# పనిచేయని సీఎంకు ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకు?

**మీనాక్షి నటరాజన్ పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం**

**ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచింది**

**విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా?**

**బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు**

హైదరాబాద్,

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిం దన్నారు. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కేసును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ కేసును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్), జ్యుడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చెప్పిన వ్యక్తికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వలేదని విమర్శించారు. అందుకే ఆ వ్యక్తి మధ్యప్రదేశ్ మంత్రికి సమాచారం ఇచ్చారని తెలిపారు. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు ఉన్నారని చెప్పారు.రూ. 100 కోట్లతో తన నివాసం సమీపంలో బోధి పెవిలియన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం నిర్మిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ.17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ.10 కోట్లు కేటాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు.పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకు? అని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రజాధనం వృథా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 7 కోట్లతో జీవో ఇచ్చి ఇప్పటికే రూ.70 కోట్ల పైన ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా? అంటూ హరీశ్ రావు అసహనం వ్యక్తం చేశారు.

# ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే లక్ష్యం

**అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తాం**

**సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తాం**

**సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు**

**వరద రక్షణ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం**

**రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్, , న్యూస్‌వార్ ప్రతినిధి

: ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు(గురువారం) జలసౌధలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు.



ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. సీతమ్మసాగర్ సహా అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అని మంత్రి తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ ద్వారా కొత్త ఆయకట్టుకు సాగునీరు, పాత ఆయకట్టుకు స్థిరీకరణ చేస్తామన్నారు. మున్నేరు – పాలేరు అనుసంధానం.. ఖమ్మం, సూర్యాపేట రైతులకు వరమన్నారు. విద్యుత్ ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటిని మళ్లించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భద్రాచలం, ఖమ్మం వరద రక్షణ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని.. ప్రతి ప్రాజెక్టుకు గడువులు నిర్దేశించి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో వెళ్తున్నాం

**మంత్రి పొన్నం ప్రభాకర్**

సిద్దిపేట జిల్లా, , న్యూస్‌వార్ ప్రతినిధి

రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డ్రైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) హుస్నాబాద్ బస్టాండ్‌ని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాలు గురించి అడిగి మంత్రి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా ఇంజినీరింగ్ కాలేజీ, టూరిజం, మెడికల్ కాలేజీ ఇండస్ట్రీయల్ కారిడార్ ద్వారా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ప్రయాణికుల సంఖ్య.. బస్టాండ్ రెవెన్యూ పరంగా ముందుందని తెలిపారు. ప్రతిరోజూ 35 వేల మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి వెళ్తుంటారని చెప్పుకొచ్చారు. హుస్నాబాద్ బస్టాండ్‌ని పెద్ద షాపింగ్ మాల్‌గా అభివృద్ధి చేస్తామని.. మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఎల్ నినో ప్రభావంతో రుతుపవనాలకు అంతరాయం

హైదరాబాద్: , న్యూస్‌వార్ ప్రతినిధి

ఎల్ నినో ప్రభావంతో దక్షిణ తెలంగాణలో రుతుపవనాలు నిలిచిపోతాయి. తెలంగాణలోని మిగిలిన 70 శాతం ప్రాంతంలో వేసవి తాపం దీర్ఘకాలం కొనసాగి, రుతుపవనాలు ఆలస్యంగా వచ్చే అవకాశం ఉంది. ఉత్తర, తూర్పు తెలంగాణలోని కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు 43లీ సెల్సియస్ దాటుతాయి. హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు మళ్లీ 40లీ సెల్సియస్ వరకు చేరతాయి. ఒకే ఒక శుభవార్త ఏమిటంటే, రుతుపవనాలు నిలిచిపోయినప్పటికీ, అధిక వేడి కారణంగా రాబోయే కొద్ది రోజుల్లో ముఖ్యంగా తెలంగాణ దక్షిణ, పశ్చిమ, తూర్పు ప్రాంతాలలో ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయి. ఉత్తర తెలంగాణలో జూన్ 17 నుంచి18 వరకు అధిక వేడి, వడగాలులు కొనసాగుతాయి. ఆ తర్వాత అల్పపీడనం కారణంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయి. విపరీతమైన వేడి కారణంగానేమో జూన్ నెలలోనే అసాధారణంగా రాత్రికి రాత్రే ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో వర్షాలు కురిశాయి. పలు ప్రాంతాల్లో 90–110 మిల్లీమీటర్ల వర్షపాతం, మరీ ముఖ్యంగా గుణదలలో ఆశ్చర్యకరంగా 102 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# ముదురుతున్న 'టీఆర్ఎస్' టైటిల్ వార్.. రంగంలోకి మరో పార్టీ

ఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

ఎమ్మెల్సీ కవిత కొత్త రాజకీయ పార్టీ పేరు చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 'తెలంగాణ రక్షణ సేన' (ు=ూ) పార్టీకి ఊహించని అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ పేరుపై ఇప్పటికే పలు అభ్యంతరాలు కేంద్ర ఎన్నికల సంఘం (జుజ×) దృష్టికి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.కవిత పార్టీ ప్రకటనకు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' కూడా 'టీఆర్ఎస్' అనే పేరు తమ పార్టీకి కేటాయించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే ఈసీఐకి దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది.ఇక కవిత పార్టీ పేరుపై భారత్ రాష్ట్ర సమితి (దీ=ూ) కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 14 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 'ు=ూ' అనే పేరు తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని, ఇప్పటికి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని పేర్కొంటూ ఆ పేరును ఇతరులకు కేటాయించవద్దని ఈసీఐకి అధికారిక ఫిర్యాదు చేసింది.అంతేకాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటనపై కూడా పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. 'ు=ూ' పేరును కేటాయించడంపై దాదాపు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఎన్నికల సంఘానికి అందినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే 'ు=ూ' పేరుతో నమోదైన



మరికొన్ని రాజకీయ పార్టీలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో రాజకీయ పార్టీ కూడా 'ు=ూ' పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ వివాదంపై వివరణ ఇచ్చేందుకు కవిత ప్రతినిధుల బృందం కూడా ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. భారీ సంఖ్యలో అభ్యంతరాలు వ్యక్తమవుతుండటంతో కవిత కొత్త రాజకీయ పార్టీకి 'టీఆర్ఎస్' పేరు దక్కుతుందా లేదా అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# మాతో ఉంటారా.. అభిషేక్‌తో ఉంటారా.. మమతకు కల్యాణ్ బెనర్జీ అల్టిమేటం..

హైదరాబాద్: , న్యూస్‌వార్ ప్రతినిధి

ఇప్పటికే తీవ్ర అంతర్గత విభేదాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తృణమూల్ కాంగ్రెస్ (ువీజ)లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. టీఎంసీ సీనియర్ నేత, ఎంపీ కల్యాణ్ బెనర్జీ పార్టీ అధినేత మమతా బెనర్జీకి నేరుగా అల్టిమేటం జారీ చేశారు. మమత మేనల్లుడు, టీఎంసీ కీలక నేత అభిషేక్‌పై తాజాగా తృణమూల్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు.'నేను మమత దీదీ వెంటే ఉన్నాను. కానీ, ఆమె ఎవరి పక్షంలో ఉన్నారో తేల్చుకోవాలి. మమత మాతో ఉంటారా.. లేక అభిషేక్‌తో ఉంటారా' అని కల్యాణ్ ప్రశ్నించారు. సంతకాల ఫోర్జరీ కేసులో చివరి నిమిషంలో తనను న్యాయవాదిగా తొలగించి అభిషేక్ అవమానించారని కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. అభిషేక్‌కు సీనియర్ లీడర్లను గౌరవించడం రాదని, అహంకారంతో తనను తాను కింగ్‌లా భావించుకోవడం వల్లే పార్టీ ధ్వంసమవుతోందని కల్యాణ్ పేర్కొన్నార. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయంతో టీఎంసీకి కష్టాలు మొదలయ్యాయి. పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీని వీడి వెళ్లిపోయారు. ముఖ్యంగా మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై చాలా కాలంగా ఉన్న అసంతృప్తిని పార్టీ నేతలు బహిరంగంగా వెళ్లగక్కుతున్నారు. తాజాగా, టీఎంసీ రాజ్యసభ ఎంపీ ప్రకాశ్ బైరక్ కూడా రాజీనామా చేశారు. వారం రోజుల వ్యవధిలో రాజ్యసభకు రాజీనామా చేసిన మూడో టీఎంసీ ఎంపీగా ప్రకాశ్ బైరక్ నిలిచారు. దీంతో ఎగువ సభలో తృణమూల్ ఎంపీల బలం పదికి తగ్గింది.



న్యూస్ వార్
వార్తా పత్రిక

సంపాదకీయం...

# మణిపూర్‌లో మళ్లీ హింసాకాండ

**మణిపూర్‌లో 2023 మే 3న కుకీజో తెగకు, మెజారిటీ మెయితీ సామాజిక గ్రూపునకు మధ్య హింసాకాండ చెలరేగిన దగ్గరనుంచి భగ్గుమంటున్న హింసాజ్వాలలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చలికాచుకుంటున్నాయి తప్ప ఆ జ్వాలలను ఆర్పే ప్రయత్నం చేయడం లేదు. తాజాగా కాంగ్‌పోక్సి జిల్లాలో మళ్లీ హింసాత్మక సంఘటనలు మొదలయ్యాయి. ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. కాల్పుల అనంతరం దుండగులు గ్రామంలోని కుకీజో వర్గానికి చెందిన ఇళ్లకు నిప్పుపెట్టారు. దుండగుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. అంతేకాదు గతంలో కుకీల మహిళలు ఇద్దరిని వివస్త్రలను చేసి నడిపించిన సంఘటన దేశవ్యాప్తంగా ఎంతటి ఆందోళనలకు దారి తీసిందో తెలిసిందే. అయినా ఇప్పటికీ అలాంటి సంఘటనలే కొనసాగుతుండడం బట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మణిపూర్‌ను ఎంత చిన్నచూపు చూస్తున్నారో తెలుస్తోంది. ఘర్షణలు జరిగిన తరువాత ఏర్పాటైన సహాయ శిబిరాల్లో నివసిస్తున్న నిస్సహాయుల్లో కనీసం 731 మంది మరణించినట్టు మణిపూర్ రాష్ట్ర హోం శాఖ వెల్లడించిన వివరాల బట్టి తెలుస్తోంది.**

జిల్లాలవారీగా ఈ వివరాలను పరిశీలిస్తే చురాచాంద్‌పూర్‌లో అత్యధికంగా 248 మంది, బిష్ణుపూర్‌లో 151 మంది, కాంగ్‌పోక్సిలో 128 మంది, ఇంపాల్ వెస్ట్‌లో 94 మంది, వక్సింగ్‌లో 60 మంది, ఇంపాల్ ఈస్ట్‌తో 25 మంది, జిరిలామ్‌లో 13 మంది, తెంగ్రోపాల్‌లో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఘర్షణలు ప్రారంభమై దాదాపు మూడేళ్లు కావస్తున్నా ఇంకా 43,000 మందికి పైగా ప్రజలు నిరాశ్రయులుగానే మిగిలి ఉండడం గమనార్హం. నిరాశ్రయుల్లో కొందరు డ్రగ్స్‌కు బానిసలు కావడం, వ్యాధిగ్రస్థులవ్వడం ఎక్కువగా కనిపిస్తోంది. ఇంపాల్ ఈస్ట్ శిబిరాల్లో నివసిస్తున్నవారిలో 217 మంది తీవ్రవ్యాధులతో మగ్గిపోతున్నారు. ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిని మార్చినా, కొన్నాళ్లు రాష్ట్రపతి పాలన విధించినా పరిస్థితిలో ఏమాత్రం మార్పు కనిపించడం లేదు. అసలు ఈ రాష్ట్రం దేశంలోనే ఉందన్న సంగతి మర్చిపోయినట్టు ఉంది. కేంద్రం లోనూ, రాష్ట్రం లోనూ ఒకే పార్టీ ప్రభుత్వం ఉంటే డబుల్ ఇంజిన్ ప్రభుత్వంగా అభివృద్ధి సానుకూలంగా సాగుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నా మణిపూర్ విషయం లో మాత్రం ఆ నినాదం ఫలించడం లేదు. హత్యానేరాలకు సంబంధించి 126 కేసులను, లైంగిక నేరాల 9 కేసులను, ఇళ్ల దహనాలు, దోపిడీలు, ఇతర ఘోర నేరాలకు ఒక గ్రూపు, ఈ విధంగా నాలుగు సిట్ గ్రూపులను సుప్రీం కోర్టు మార్గదర్శకాలపై మొత్తం 42 సిట్ గ్రూపులు దర్యాప్తు చేస్తున్నాయి. లైంగిక నేరాలకు సంబంధించి 3023 కేసులు నమోదైనా, వాటిలో కేవలం 6 శాతం కేసులకే ఛార్జిషీట్లు దాఖలయ్యాయి. బీరేన్‌సింగ్ నివాసంపై ఆందోళనకారులు దాడిచేసినప్పుడు కర్ఫ్యూ విధించారు. ఇంటర్నెట్ సర్వీసులు బంద్ చేయించారు. గత ఏడాది కేంద్రపాలిత ప్రాంతాలతోసహా కల్లోలిత మణిపూర్‌లో అత్యధికంగా 21 పర్యాయాలు ఇంటర్నెట్ సేవలను ఆపివేశారు. అయితే తరచుగా ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడానికి డిజిటల్ గవర్నన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో గ్లోబల్ గవర్నర్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో గ్లోబల్ లీడర్ కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు ఇలాంటి చర్యలు విఘాతం కలిగిస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన టెలికమ్యూనికేషన్ చట్టం 2023, టెలీకమ్యూనకేషన్స్, 2024 గురించి కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంలో 2018 21లోనే ప్రపంచం లోనే అత్యధికంగా అంతర్జాల సేవల నిలిపివేత సంఘటనలు భారత్ లోనే నమోదయ్యాయని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. మణిపూర్‌లో కొన్ని వందల శతాబ్దాల క్రితమే మణిపూర్ లోయ ప్రాంతంలో మెయితీల ఉనికి ఉంది. 1777లో బెంగాల్ గవర్నర్ జనరల్‌గా వారెన్ హేస్టింగ్స్ ఉన్నప్పుడు చిట్టగాంగ్‌లో బ్రిటిషర్లపై ఒక తెగ దాడి సందర్భంగా తొలిసారి కుకీల ప్రస్తావన వచ్చింది. ఆ తరువాత కుకీలను పాత కుకీలు, కొత్త కుకీలుగా విభజించారు. ఆంగ్లో బర్మా యుద్ధం జరిగినప్పుడు బర్మా నుంచి వచ్చిన వారే కొత్తకుకీలుగా తెలుస్తోంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1949 అక్టోబరు 15 నుంచి మణిపూర్ అధికారికంగా భారత్‌లో అంతర్భాగమైంది. ఆ సమయంలో మెయితీలకు ఎస్‌టి హోదా ఇవ్వాలన్న చర్చ వచ్చింది. కానీ అది కార్యరూపం దాల్చలేదు. బ్రిటిష్ పాలకుల అండదండలతో కుకీలు మణిపూర్ కొండ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. నాగా తెగల దాడులనుంచి లోయ ప్రాంతాలను రక్షించే పనిలో ఉండేవారు. ఓ రకంగా బ్రిటిష్ పాలకుల కిరాయి సైన్యంగా పనిచేసే వారు. తెల్లదొరలు తమ వ్యూహంలో భాగంగా ఒక తెగకి వ్యతిరేకింగా మరో తెగని, వారికి వ్యతిరేకంగా మరో తెగవారిని ప్రోత్సహించారు. మరిన్ని కనుగొనండి కెరీర్ వార్తలు ఇ- పేపర్ సేవ ఎడిటోరియల్ సేవలు ూశ్రీంశీ =ఖుం – మానసిక వికలాంగుల సంక్షేమంపై చిన్నచూపు కొండ ప్రాంతాల్లో కుకీల ప్రాబల్యం పెరిగిపోవడానికి, బ్రిటిష్ వారి వ్యూహాలే కారణమని తెలుస్తోంది. నేటి ఘర్షణలకు మూలంపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. లోయ ప్రాంతంలో నివసించే మెయితీలు ఎస్‌టి హోదా కోసం డిమాండ్ చేస్తూ ఉంటే కొండ ప్రాంతంలో



ఎస్‌టి హోదా ఉన్న కుకీలు తమకు ప్రత్యేక పరిపాలనా యంత్రాంగం కావాలని పట్టుబడుతూ ఉండడంతో హింస చెలరేగుతోంది. 1949 తర్వాత మయన్మార్ నుంచి అక్రమ వలసదారులు భారీగా తరలివచ్చి కుకీ సమాజంలో కలిసిపోయారని, అదే నేటి సంఘర్షణలకు మూలమని చరిత్రకారుడు నింగ్‌తౌజ తెలిపారు. మణిపూర్ చరిత్రతో నేటి ఘర్షణలకు సంబంధం లేదని ఆయన చెబుతున్నారు. రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో ఏళ్ల తరబడి నివాసం ఏర్పాటు చేసుకున్న అక్రమ వలసదారుల్ని ఏరివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు కుకీలలో ఆందోళనకు దారి తీస్తున్నాయి.

# మోహన్ నాయక్ ఆస్తులు వందకోట్లకు పైగానే

## ఆర్‌అండ్‌బీ ఈఎన్‌సీ మోహన్ నాయక్ ఇంట్లో సోదాలు

## భారీగా బంగారం, నగదు, ఆస్తులు గుర్తించిన ఏసిబి

## కిలో బంగారం, 60 లక్షల నగదు స్వాధీనం

హైదరాబాద్,

ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణల నేపథ్యంలో రోడ్లు మరియు భవనాల శాఖ (ఆర్‌అండ్‌బీ) ఈఎన్‌సీ మోహన్ నాయక్ నివాసంతో పాటు ఆయనకు సంబంధించిన పలు ప్రాంతాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు విస్తృత స్థాయిలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఉదయం నుంచి తనిఖీలు కొనసాగాయి. మోహన్ నాయక్ ఈఎన్‌సీ హోదాలో ఉన్న సమయంలో వందల కోట్ల రూపాయల విలువైన ఆస్తులను కూడబెట్టినట్లు ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో మొత్తం 11 చోట్ల ఏకకాలంలో దాడులు చేపట్టారు. మియాపూర్ లోని ఓ గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న విల్లా నంబర్–98లో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏసీబీ బృందాలు సోదాలు నిర్వహించాయి. భద్రతా కారణాల దృష్ట్యా అధికారుల అనుమతి లేకుండా ఎవరినీ లోపలికి అనుమతించ లేదు. సోదాల సందర్భంగా పలు కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు, నగదు, బంగారు ఆభరణాలను అధికారులు గుర్తించినట్లు సమాచారం. ప్రాథమిక సమాచారం ప్రకారం.. రోడ్ల నిర్మాణాలకు సంబంధించిన టెండర్ల కేటాయింపుల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు మోహన్



నాయక్‌పై గతంలోనే పలు ఆరోపణలు వచ్చాయి. ముఖ్యంగా కాంట్రాక్టర్లకు టెండర్లు కేటాయించే ప్రక్రియలో అక్రమాలకు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఏసీబీ విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. సోదాలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి లెక్కలు, స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువపై అధికారిక వివరాలు వెల్లడించాల్సి ఉంది. సాయంత్రం వరకు ఈ తనిఖీలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. సోదాలు పూర్తయిన అనంతరం కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీబీ వెల్లడించనున్నారు. మోహన్ నాయక్ ఇంటితోపాటు 15 ప్రాంతాల్లోని ఆయన బంధువుల నివాసాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. అతడి ఇంట్లో 20కి పైగా విదేశీ మద్యం సీసాలను గుర్తించారు. మంగళవారం ఉదయం నుంచి తనిఖీలు కొనసాగుతున్నాయని, సోదాలు పూర్తయిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు. మోహన్ నాయక్ ఇంట్లో చేపట్టిన తనిఖీల్లో రూ.60లక్షల నగదు గుర్తించినట్లు ఏసీబీ జాయింట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. కిలో బంగారు నగలు, 13 బంగారు బిస్కెట్లు గుర్తించినట్లు తెలిపారు. హైదరాబాద్, నిజామాబాద్‌లో ఇళ్ల స్థలాల పత్రాలు గుర్తించామని తెలిపారు. మరోవైపు, మోహన్ నాయక్ కార్యాలయంలోనూ ఏసీబీ సోదాలు జరిపింది. ఎర్రమంజిల్‌లోని కార్యాలయంలో పలు ఫైళ్లను తనిఖీ చేస్తున్నారు. అక్కడి అధికారుల నుంచి కూడా వివరాలు సేకరిస్తున్నారు. అతడి ఆస్తుల విలువ రూ.100 కోట్లకు పైనే ఉంటుందని ఏసీబీ అంచనా వేస్తోంది.

## ప్రగతి ఫలాలు భారతీయులకు చేరవేసిన ఘనుడు

అమరావతి

భారత ప్రధానిగా నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టి 12 ఏళ్లు పూర్తయ్యాయి. ఎన్నికైన ప్రధానిగా అత్యధిక కాలం కొనసాగిన అరుదైన రికార్డును సొంతం చేసుకోనున్న మోదీకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కొందరు నాయకులు దేశాన్ని పరిపాలిస్తారని, కొద్దిమంది మాత్రమే దాని గమనాన్ని మారుస్తారని చంద్రబాబు అన్నారు. ప్రధాని మోదీ 4,399 రోజుల నిరంతర పదవీ కాలంతో భారతదేశాన్ని ప్రతి స్థాయిలో పరివర్తన చేశారని కొనియాడారు. ఆయన భారతదేశానికి అత్యధిక కాలం పనిచేసిన ప్రధానమంత్రిగా నిలిచారని, ఇది రికార్డు మాత్రమే కాదని ఆయన వ్యాఖ్యానించారు. నీటి కుళాయి నుంచి చంద్రయాన్ చంద్రుణ్ని చేరడం వరకు, పొలంలో రైతు ఆకాంక్షల నుంచి సరిహద్దులో సైనికుడి ధైర్యం వరకు ప్రతి రంగంలో దేశ విశ్వాసాన్ని, సామర్థ్యాలను బలోపేతం చేశారని చంద్రబాబు తెలిపారు. ప్రగతి ఫలాలు ప్రతి భారతీయుడికి చేరేలా చేశారని, సంక్షేమం–అభివృద్ధి మధ్య సమతుల్యతను కాపాడారని ప్రశంసించారు. అత్యంత బలహీనులకు మద్దతు అందిస్తూనే అవకాశాలను విస్తరించి, ఆర్థిక పునాదులను బలోపేతం చేసే సంస్కరణలను మోదీ మేళవించారని చెప్పారు. కరుణ, ఆశయం రెండూ కలిసి సాగగలవని ఆయన నిరూపించారని వ్యాఖ్యానించారు. ఈ అద్భుతమైన మైలురాయిని చేరుకున్నందుకు ఏపీ ప్రజల తరఫున ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు అభినందనలు తెలియజేశారు. స్వర్ణాంధ్రను నిర్మించడానికి వికసిత్ భారత్ సాకారం కోసం కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు. ప్రధానిగా వరుసగా మూడుసార్లు ఎన్నికై, అత్యధిక కాలం దేశాన్ని పాలించిన రికార్డును సాధించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మంత్రి లోకేశ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'మన దేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూను అధిగమించి మోదీ నెలకొల్పిన ఈ రికార్డు అనితరసాధ్యం. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం భారతదేశాన్ని ప్రపంచంలో అజేయశక్తిగా, సగర్వంగా నిలిపింది. ప్రజలకు అవకాశాలు, గౌరవం కల్పించడం, స్వావలంబన, సాధికారత దిశగా దేశాన్ని నడిపించిన మోదీ సమర్థ నాయకత్వానికి జేజేలు' అంటూ ఎక్స్‌లో లోకేశ్ కొనియాడారు.

## ఓజి గంజాయి స్మగ్లింగ్ ముఠా బట్టబయలు

### జూనియర్ ఆర్టిస్ట్ దొడ్డి సూరి కళ అరెస్ట్

హైదరాబాద్,

హైదరాబాద్‌లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణా నెట్‌వర్క్‌ను ఈగల్ ఫోర్స్ తెలంగాణ, కస్టమ్స్ విభాగం, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సంయుక్తంగా ఛేదించాయి. బ్యాంకాక్– ఇండియా మార్గంలో సాగుతున్న ఓజి గంజాయి స్మగ్లింగ్ ముఠాను బట్టబయలు చేసి కీలక నిందితులను గుర్తించారు. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన జూనియర్ ఆర్టిస్ట్ దొడ్డి సూరి కళను శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారులు అరెస్ట్ చేశారు. ఆమె వద్ద నుంచి 2.15 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న సమయంలో కస్టమ్స్ అధికారులు తనిఖీలు నిర్వహించగా ఈ డ్రగ్స్ బయటపడ్డాయి. కేరళకు చెందిన చల్లిల్ పుత్తన్‌పురయిల్ నఫ్షీద్ అలియాస్ అలెక్స్ ఈ ముఠాకు ప్రధాన సూత్రధారిగా ఉన్నట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. మహిళా జూనియర్ ఆర్టిస్టులను లక్ష్యంగా చేసుకుని ఒక్కో ట్రిప్‌నకు రూ.20 వేల వరకు పారితోషికం ఇస్తామని ఆశ చూపించి వారిని డ్రగ్స్ రవాణాకు వినియోగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల విచారణలో మరికొన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2026 మార్చిలో సూరి కళ మొదటిసారి బ్యాంకాక్‌కు వెళ్లి అక్కడి నుంచి గంజాయిని తీసుకువచ్చి చెన్నైలో ముఠా సభ్యులకు అప్పగించినట్లు తేలింది. అనంతరం ఏప్రిల్ 2026లో మరోసారి బ్యాంకాక్ వెళ్లి మాదకద్రవ్యాలను భారత్‌కు తీసుకువచ్చి హైదరాబాద్‌లో అందజేసినట్లు గుర్తించారు. జూన్ 2026లో మూడోసారి అదే తరహా ప్రయత్నం చేస్తుండగా శంషాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు.. జూనియర్ ఆర్టిస్ట్ దొడ్డి సూరి కళను పట్టుకున్నారు. దీంతో అంతర్జాతీయ స్మగ్లింగ్ నెట్‌వర్క్ కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ముఠాలో రాజు బిస్వాస్ అనే వ్యక్తి కూడా కీలక పాత్ర పోషించినట్లు దర్యాప్తులో తేలింది. అలాగే గంగా భవాని, గౌరి అనే మరో ఇద్దరు మహిళలను కూడా బ్యాంకాక్‌కు పంపించి గంజాయి రవాణా చేయించినట్లు అధికారులు గుర్తించారు. మహిళా ఆర్టిస్టులను ఎరగా వేసుకుని అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లింగ్ నిర్వహిస్తున్న ఈ ముఠాపై అధికారులు మరింత సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. ఈ నెట్‌వర్క్‌కు సంబంధించిన మరికొంతమంది సభ్యులు, ఆర్థిక లావాదేవీలు, విదేశీ సంబంధాలపై విచారణ కొనసాగుతోంది. 2.15 కిలోల క్షఉ గంజాయి స్వాధీనం కావడంతో పాటు అంతర్జాతీయ డ్రగ్స్ రాకెట్‌కు సంబంధించిన కీలక ఆధారాలు కూడా లభించినట్లు అధికారులు తెలిపారు.

## స్టీల్ ప్లాంట్ బాధితుకలు అండగా ఉంటాం

### బాధిత కుటుంబాలకు లోకేశ్ పరామర్శ

### అధికారుల నుంచి ప్రమాద వివరాలు ఆరా

విశాఖపట్నం,

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధిత కుటుంబాలను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. మంగళవారం ఉదయం కేజీహెచ్ ఆస్పత్రికి చేరుకున్న మంత్రి.. మార్చురీలో ఎంతమంది ఉన్నారనే దానిపై జాయింట్ కలెక్టర్ విద్యాధరిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో చనిపోయిన ఎమినిది మంది బంధువులను పరామర్శించారు. వారి నుంచి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆపై సెవెన్ హిల్స్ ఆస్పత్రికి మంత్రి వెళ్లారు. స్టీల్ ఎ÷–లాంట్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సెవెన్ హిల్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సూరిబాబు, పైడిరాజు, పి.శ్రీనివాసరావు ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని, ఆసుపత్రిలో అందుతున్న చికిత్సను వైద్యులను అడిగి తెలుసుకున్నారు . అనంతరం గాయపడిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని లోకేశ్ చెప్పారు. మంత్రి లోకేశ్‌తో పాటు కేంద్రమంత్రి భూపతి రాజు, హోంమంత్రి అనిత, ఎంపీ భరత్, పల్లా శ్రీనివాసరావు.. వాసంసెట్టి బాధితులను పరామర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం జరిగింది. లాడిల్ నుంచి ద్రవ ఉక్కు బకెట్లు కింద పడిపోయాయి. పలువురు కార్మికులపై ద్రవ ఉక్కు పడి అక్కడికక్కడే బూడిదయ్యారు. ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు మృతి చెందారు. మృతదేహాలు పూర్తిగా కాలిపోయి గుర్తుపట్టలేని విధంగా మారాయి. అటు ఎనిమిది మృతదేహాలను పోస్టుమార్టం కోసం కేజీహెచ్‌కు తరలించారు. మృతదేహాలను గుర్తించేందుకు మృతుల బంధువుల శాంపిల్స్‌ను తీసుకుని ల్యాబ్‌కు పంపిస్తామని వైద్యులు చెబుతున్నారు. డీఎన్ఏ పరీక్షలు పూర్తయ్యేందుకు నాలుగు రోజుల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ ప్రమాదంలో గాయపడిన వారు విశాఖలోని కిమ్స్, సెవెన్ హిల్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.


## విశాఖ స్టీల్ ప్లాంట్ దుర్ఘటన బాధాకరం

### ఘటనపై ముగ్గురు నిపుణులతో కమిటీ ఏర్పాటు

### బాధితులను పరామర్శించిన డిప్యూటి సిఎం పవన్

విశాఖపట్నం,

విశాఖ ఉక్కు కర్మాగారంలో మెటల్ లిక్విడ్ లాడిల్ పేలి ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మంగళవారం విశాఖకు చేరుకున్న ఆయన, మొదట ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. అనంతరం స్టీల్ ఎ÷–లాంట్ పరిధిలోని ప్రమాద స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, యాజమాన్యంతో మాట్లాడారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఘోర ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు కోసం ముగ్గురు నిపుణులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, త్వరలోనే ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆస్పత్రిలో ఉన్న క్షతగాత్రుల వైద్య ఖర్చులన్నింటినీ ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ పవన్ కల్యాణ్ కీలక ప్యాకేజీని ప్రకటించారు. ప్రమాదంలో మరణించిన రెగ్యులర్ ఉద్యోగుల కుటుంబాలకు రూ. 1.72 కోట్లు, కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు రూ. 45.75 లక్షల పరిహారంతో పాటు, మృతుల కుటుంబాలకు అదనంగా రూ. 25 లక్షల సహాయం అందజేస్తామన్నారు. అంతేకాకుండా, స్టీల్ ఎ÷–లాంట్ ఉద్యోగులు, కార్మికులు ఎవరూ నివాసాల గురించి ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రతి కార్మికుడు తమ రిటైర్మెంట్ వరకు స్టీల్ ఎ÷–లాంట్ క్వార్టర్స్ లోనే కొనసాగేలా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.



న్యూస్ వార్
వార్తా పత్రిక

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణలో పాల్గొన్న సంస్థాన్ బిజెపి నాయకులు



సంస్థ నారాయణపురం జూన్ 11 (న్యూస్ వార్ )

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ -- 2026 లో భాగంగా నల్లగొండ జిల్లా స్థాయి శిక్షణ శిబిరం యాదగిరిగుట్టలోని సౌభాగ్య రిసార్ట్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ శిక్షణ శిబిరంలో భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, కార్యకర్తల బాధ్యతలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజలతో మమేకమయ్యే విధానం తదితర అంశాలపై పార్టీ సీనియర్ నాయకులు మరియు శిక్షకులు కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్నారు ఈ కార్యక్రమానికి సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వీరాజు గౌడ్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరువీరారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ యాదవ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలు రాజు యాదవ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటాచారి చిమిర్యాల గ్రామ సర్పంచ్ ఉప్పల రమేష్ గౌడ్,సాగర్ల లింగయ్య యాదవ్,జిల్లా నాయకులు వంగరి రఘు,జక్కర్తి బిక్షం,ఆత్కూరి రాములు,మండల ప్రధాన కార్యదర్శులు కొండమీది కిరణ్, చిలువేరు వెంకటేష్ మండల కార్యదర్శి కోడూరు బీరయ్య వావిలపల్లి ఉపసర్పంచ్ మెరుగు సైదులు పాల్గొని శిక్షణ పొందారు. పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఇటువంటి శిక్షణ శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని వారు అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

# కవిత పార్టీ పేరుపై పెద్ద ట్విస్ట్.. టిఆర్ఎస్ మాదేనంటూ ఈసీకి భారీగా అభ్యంతరాలు




తెలంగాణ రాజకీయాల్లో టీఆర్ఎస్ పేరు కోసం రాజకీయ పార్టీల మధ్య టైటిల్ వార్ ముదురుతోంది. టీఆర్ఎస్ పేరు వచ్చేలా తెలంగాణ రక్షణ సేన పేరుతో కల్వకుంట్ల కవిత ప్రకటించిన పార్టీ పేరుపై పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం అయినట్లు తెలుస్తోంది. తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పేరుపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే చెప్పాలంటూ న్యూస్ పేపర్లలో కవిత ఇచ్చిన యాడ్స్ పై దాదాపు 700 అభ్యంతరాలు అందినట్లు తెలుస్తోంది.

**సోలాపూర్ నేత దరఖాస్తుతో కొత్త ట్విస్ట్!**

కవిత తన పార్టీ పేరును అధికారికంగా ప్రకటించాడనికి ఒక రోజు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్డ్యాల్ "తెలంగాణ రాష్ట్రసామాజిక సేన" అనే పార్టీ పేరు కోసం కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు తెలుస్తోంది. కవిత ప్రకటించిన తెలంగాణ రక్షణ సేన, దాయానంద్ దరఖాస్తు చేసుకున్న తెలంగాణ రాష్ట్రసామాజిక సేన రెండు పార్టీల సంక్షిప్త నామం టిఆర్ఎస్ ఒక్కటే కావడంతో ఈసీ వద్ద టైటిల్ వార్ మొదలైందనే చర్చ జరుగుతోంది.రాజకీయాల్లో సొంత వేదిక ఏర్పాటు చేసుకోవాలని గత కొంత కాలంగా కసరత్తు చేసుకున్న కవితకు పార్టీ పేరు విషయంలో అడ్డంకులు తప్పడం లేదు. గత నెలలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ సమయంలో కవిత తన నోటితో మన పార్టీ పేరు టీఆర్ఎస్ ప్రకటించగా ఆ వేదికపై ఏర్పాటు చేసిన స్క్రీన్లపై మాత్రం తెలంగాణ రాష్ట్ర సేన అని ప్రదర్శించారు. ఆ తర్వాత కొన్ని రోజులకే తెలంగాణ రక్షణ సేనగా ప్రకటించారు. దీంతో రోజుల వ్యవధిలోనే పార్టీ పేరు మారడం సంచలనంగా మారింది. ఈ క్రమంలో మరోసారి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కవిత కొత్త పార్టీకి టిఆర్ఎస్ అనే పేరు కొనసాగబోతోందా లేదా అనేది ఉత్కంఠగా మారింది.

# మీనాక్షి నటరాజన్ పిటీషన్ విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు

మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ ను రిటర్నింగ్ ఆఫీసర్ తిరస్కరించిన సంగతి తెలిసిందే. మీనాక్షి నామినేషన్రిటర్నింగ్ ఆఫీసర్ తిరస్కరించిన సంగతి తెలిసిందే. మీనాక్షి నామినేషన్ తిరస్కరణపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది కాంగ్రెస్.నామినేషన్ను తిరస్కరించిన రిటర్నింగ్ ఆఫీసర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ అత్యవసర విచారణ జరపాలని కోరింది.మీనాక్షిపై తెలంగాణలో అసలు క్రిమినల్ కేసే లేదని, కేవలం కోర్టు నోటీసు మాత్రమే ఉందని పిటిషన్లో పేర్కొంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పిటిషన్ పై విచారణకు అంగీకరించింది సుప్రీంకోర్టు.గురువారం (జూన్ 11) ఈ పిటిషన్ పై విచారణకు అంగీకారం తెలిపిన సుప్రీంకోర్టు తక్షణ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంటూ విచారణను శుక్రవారానికి (జూన్12) వాయిదా వేసింది.మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, జైరామ్ రమేశ్, అభిషేక్ మను సింఘ్వీ తదితరులు ఎన్నికల సంఘాన్ని బుధవారం కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ అభిషేక్ మను సింఘ్వీ మాట్లాడుతూ.. రిటర్నింగ్ ఆఫీసర్ నిర్ణయం చట్టబద్ధంగా లేదన్నారు.

# ఖరీఫ్ సీజన్ ప్రారంభం నేపథ్యంలో రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులు పాటించాలి

## నాంపల్లి మండల వ్యవసాయ అధికారి బండారు శివతో న్యూస్ వార్ ముఖాముఖి

(న్యూస్ వార్ ప్రతినిధి - నాంపల్లి)

వానాకాలం సాగు సీజన్ నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, ధృవీకరించిన విత్తనాలు, ఎరువులు మాత్రమే కొనుగోలు చేయాలని నాంపల్లి మండల వ్యవసాయ అధికారి బండారు శివ సూచించారు.రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవడంతో పాటు భూసార పరీక్షలు చేయించుకొని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని కోరారు. గురువారం నాంపల్లి మండల కేంద్రంలో "న్యూస్ వార్"కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై వివరించారు.

**న్యూస్ వార్ :** ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌కు మండలంలో రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయా?

**ఏవో :** ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన విత్తనాల లభ్యతపై వ్యవసాయ శాఖ నిరంతరం పర్యవేక్షణ చేస్తోంది. రైతుల అవసరాలను ముందుగానే అంచనా వేసి ప్రభుత్వం మరియు ప్రైవేట్ రంగాల ద్వారా విత్తనాలను అందుబాటులో ఉంచే చర్యలు తీసుకుంటున్నాం. రైతులు ధృవీకరించిన విత్తనాలను మాత్రమే వినియోగించాలని, కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకుని భద్రపరచుకోవాలని సూచిస్తున్నాం.

**న్యూస్ వార్ :** ప్రభుత్వం ద్వారా అందించే విత్తనాల నాణ్యతపై అధికారులు ఎలా పర్యవేక్షిస్తున్నారు?

**ఏవో:** ప్రభుత్వం ద్వారా సరఫరా అయ్యే విత్తనాల నాణ్యతను విత్తనోత్పత్తి దశ నుంచే పర్యవేక్షిస్తాం. విత్తన క్షేత్రాల తనిఖీలు, నాణ్యతా ప్రమాణాల ధృవీకరణ అనంతరం మాత్రమే రైతులకు విత్తనాలను అందజేస్తారు. ప్రతి విత్తన సంచిపై ఉన్న ట్యాగ్, మొలక శాతం, స్వచ్ఛత ప్రమాణాలను పరిశీలిస్తూ నాణ్యమైన విత్తనాలు రైతులకు అందేలా చర్యలు తీసుకుంటున్నాం.

**న్యూస్ వార్ :** ప్రైవేట్ దుకాణాల్లో అధిక ధరలకు విత్తనాలు అమ్ముతున్నారనే రైతుల ఫిర్యాదులపై ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

**ఏవో:** ప్రైవేట్ దుకాణాల్లో అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు అందినప్పుడు వెంటనే తనిఖీలు నిర్వహిస్తాం. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధర ( ఎమ్మార్పీ) కంటే ఎక్కువ ధరలకు విక్రయించడం చట్టవిరుద్ధం. ఉల్లంఘనలు నిర్ధారణ అయితే సంబంధిత డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. రైతులు తప్పనిసరిగా బిల్లు తీసుకుని భద్రపరచుకోవాలి.

**న్యూస్ వార్:** యూరియా, డీఏపీ వంటి ఎరువులు రైతులకు సరిపడా నిల్వలో ఉన్నాయా?

**ఏవో:** ప్రస్తుతం నాంపల్లి మండలంలో యూరియా, డీఏపీ మరియు ఇతర ఎరువుల లభ్యతను నిరంతరం సమీక్షిస్తున్నాం. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందుబాటులో ఉండేలా సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తున్నాం. ఎరువుల నిల్వలు మరియు డిమాండ్ పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం.

**న్యూస్ వార్:** కొంతమంది ఎరువుల డీలర్లు "నష్టం వస్తోంది" అంటూ యూరియా తీసుకురావడం లేదని రైతులు చెబుతున్నారు. దీనిపై మీ స్పందన ఏమిటి?

**ఏవో:** ఎరువుల సరఫరాకు సంబంధించిన సమస్యలు మా దృష్టికి వచ్చినప్పుడు సంబంధిత డీలర్లు, సరఫరా సంస్థలతో సమన్వయం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటాం. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నాం.

**న్యూస్ వార్:** నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందుల నియంత్రణకు ప్రత్యేక తనిఖీలు చేస్తున్నారా?

**ఏవో:** నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు మరియు నాణ్యత లేని ఎరువుల నియంత్రణకు వ్యవసాయ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ప్రతి సంవత్సరం నిర్దేశిత లక్ష్యాల ప్రకారం విత్తనాలు, పురుగుమందులు మరియు ఎరువుల నమూనాలను సేకరించి ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రయోగశాలలకు విశ్లేషణ కోసం పంపిస్తున్నాం. ఖరీఫ్ మరియు రబీ సీజన్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ విక్రయ కేంద్రాలు, గోదాములను పరిశీలిస్తున్నాం. నాణ్యతా ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే సంబంధిత డీలర్లు, పంపిణీదారులు లేదా తయారీ సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

**న్యూస్ వార్:** ఈసారి మండలంలో ఏ పంటలు సాగు చేయాలని వ్యవసాయ శాఖ రైతులకు సూచిస్తోంది?

**ఏవో:** నాంపల్లి మండలంలోని భూసార పరిస్థితులు, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులు మరియు మార్కెట్



అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపిక చేసుకోవాలని సూచిస్తున్నాం. వరి, పత్తి, కంది, పెసర, మినుము వంటి పంటలతో పాటు పంటల వైవిధ్యాన్ని పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించుకోవచ్చని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

**న్యూస్ వార్:** వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతులకు ఏ ప్రత్యామ్నాయ పంటలు సూచిస్తున్నారు?

**ఏవో:** వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు లేదా వర్షాలు ఆలస్యమైనప్పుడు రైతులు తక్కువ కాలంలో పండే మరియు తక్కువ నీటి అవసరం ఉన్న కంది, పెసర, మినుము, ఆముదం, జొన్న, సజ్జ వంటి పంటలను సాగు చేయాలని సూచిస్తున్నాం. తేమ సంరక్షణ పద్ధతులపై కూడా అవగాహన కల్పిస్తున్నాం.

**న్యూస్ వార్:** సేంద్రీయ వ్యవసాయంపై రైతుల్లో అవగాహన పెంచేందుకు శాఖ ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తోంది?

**ఏవో:** రైతు వేదికల ద్వారా సేంద్రీయ వ్యవసాయం, సహజ వ్యవసాయం, భూసార పరిరక్షణ మరియు సమగ్ర పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. శిక్షణా కార్యక్రమాలు, క్షేత్ర ప్రదర్శనలు మరియు రైతు సమావేశాల ద్వారా సేంద్రీయ వ్యవసాయ ప్రయోజనాలను రైతులకు వివరిస్తున్నాం.

**న్యూస్ వార్:** రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నుంచి ఏమైనా ప్రోత్సాహకాలు ఉన్నాయా?

**ఏవో:** సహజ మరియు సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోంది. రైతులకు శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ సమతుల్య ఎరువుల వినియోగం, సేంద్రీయ పద్ధతుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నాం. భూసార ఆరోగ్యాన్ని కాపాడే విధానాలను ప్రోత్సహిస్తున్నాం.

**న్యూస్ వార్:** భూసార పరీక్షలు ఎంతవరకు నిర్వహిస్తున్నారు? రైతులు ఎక్కడ పరీక్ష చేయించుకోవచ్చు?

**ఏవో :** ప్రతి సంవత్సరం నిర్దేశిత లక్ష్యాల ప్రకారం భూసార నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నాం. రైతులు తమ పొలాల నుంచి మట్టి నమూనాలను సేకరించి గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి ( ఏ ఈ ఓ ) ద్వారా లేదా మండల వ్యవసాయ కార్యాలయంలో అందజేయవచ్చు.

**న్యూస్ వార్ :** భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగంపై రైతులకు సలహాలు ఇస్తున్నారా?

**ఏవో :** భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా రైతులకు సమతుల్య ఎరువుల వినియోగంపై సలహాలు అందిస్తున్నాం. భూమిలో ఏ పోషకాలు తక్కువగా ఉన్నాయో గుర్తించి వాటికి అనుగుణంగా ఎరువుల వినియోగం సూచిస్తున్నాం.

**న్యూస్ వార్ :** రైతు వేదికల ద్వారా రైతులకు ఎలాంటి సేవలు అందుతున్నాయి?

**ఏవో :** రైతు వేదికలు రైతులకు వ్యవసాయ అవగాహన మరియు శిక్షణా కేంద్రాలుగా పనిచేస్తున్నాయి. పంటల యాజమాన్య పద్ధతులు, సమగ్ర పురుగు నివారణ, భూసార పరిరక్షణ, ఎరువుల సమతుల్య వినియోగం, సేంద్రీయ వ్యవసాయం, వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

**న్యూస్ వార్ :** రైతు బీమా నమోదు విషయంలో రైతులు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన విషయాలు ఏమిటి?

**ఏవో :** రైతు బీమా పథకం తెలంగాణ ప్రభుత్వం రైతు కుటుంబాల సామాజిక భద్రత కోసం అమలు చేస్తున్న ఒక ముఖ్యమైన పథకం. రైతులు తమ భూమి, ఆధార్ మరియు నామినీ వివరాలు సక్రమంగా నమోదు చేయించుకోవాలి.

**న్యూస్ వార్:** వర్షాలు ఆలస్యమైతే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి?

**ఏవో :** వర్షాలు ఆలస్యమైనప్పుడు రైతులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా వ్యవసాయ శాఖ సూచనలను అనుసరించాలి. తక్కువ కాల వ్యవధి పంటలు, ప్రత్యామ్నాయ పంటలు మరియు తేమ సంరక్షణ పద్ధతులను అనుసరించడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చు.

**న్యూస్ వార్ :** రైతులు ఎరువులు లేదా విత్తనాల సమస్యలపై ఫిర్యాదు చేయాలంటే ఎవరిని సంప్రదించాలి?

**ఏవో :** రైతులు విత్తనాలు, ఎరువులు లేదా పురుగుమందులకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదురైతే గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి ( ఏ ఈ ఓ ), మండల వ్యవసాయ అధికారి ( ఎం ఏ ఓ ) కార్యాలయం లేదా జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించవచ్చు.

**న్యూస్ వార్:** వ్యవసాయ శాఖ తరఫున రైతులకు చివరిగా మీరు చెప్పదలిచిన సూచనలు ఏమిటి?

**ఏవో :** నాంపల్లి మండల రైతులందరూ ధృవీకరించిన విత్తనాలు, ఎరువులు మరియు పురుగుమందులను మాత్రమే కొనుగోలు చేయాలి. కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకుని భద్రపరచుకోవాలి. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించాలి. వ్యవసాయ శాఖ అందించే సాంకేతిక సూచనలు, శాస్త్రీయ సలహాలు మరియు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు, అధిక ఆదాయం సాధించాలని కోరుతున్నాను.

# గో టు విలేజ్ కార్యక్రమాలను విజయవంతం చేయండి

## ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిబోయ లింగస్వామి మాదిగ

చౌటుప్పల్ జూన్ 11 (న్యూస్ వార్)

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో జరిగిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఈ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా భారతదేశంలో అనేకమైన సామాజిక ఉద్యమాలు సృష్టించి విజయం సాధించిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉందని ఆయన అన్నారు. మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 30 సంవత్సరాల క్రితం ఏర్పడినటువంటి ఎమ్మార్పీఎస్ (దండోరా) ఉద్యమం ఆనాటి నుంచి నేటి వరకు అనేక ఉద్యమాలకు నాంది పలుకుతుందని అన్నారు. ఎక్కడ ఏ జాతికి అన్యాయం జరిగిన న్యాయం వైపు ఉండి కొట్లాడే సంఘం ఎమ్మార్పీఎస్ అని అన్నారు. రాష్ట్రంలో వచ్చిన ఆరోగ్యశ్రీ పథకం కావచ్చు, వికలాంగుల, వితంతువుల పింఛన్లే కావచ్చు అన్నిటికీ ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితమే అని వారన్నారు. అదే విధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఎమ్మార్పీఎస్ది కీలక పాత్ర అని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితంగా వచ్చినటువంటి ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగ, మాదిగ ఉపకులాలన్నీ కూడా అందుకోవాలని అందులో భాగంగానే మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామాలకు తరలండి (గో టు విలేజ్) కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ నిర్వహిస్తుందని దాన్ని మండల వ్యాప్తంగా విజయవంతం చేయడానికి అందరూ కృషి చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాము, ఎమ్మార్పీఎస్ మున్సిపల్ అధ్యక్షులు ఎర్ర శంకర్, ఎమ్మార్పీఎస్ తాళ్ళసింగారం గ్రామ శాఖ అధ్యక్షులు దోనకొండ కిరణ్ కుమార్,ఉదరి యాదయ్య, బోయ జోసఫ్, బోయ సృజన్,లు పాల్గొన్నారు



Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,